ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 30.09.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లాల వారీగా కలెక్టర్లు అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.
2. ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు పూర్తిస్థాయి అంచనాలు రూపొందించాలని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు.
3. తన హయాంలో రాష్ట్ర పోలీసులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వంగా ఉందని ఈరోజు పదవీ విరమణ చేసిన పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జితేందర్ చెప్పారు.
4. తెలంగాణ సాంస్కృతిక పండుగ బతుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులు సొంతం చేసుకుంది.

-----------------------

**ELECTIONS**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లాల వారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ ను ప్రతి ఒక్కరూ పాటించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించగా.. పోలీస్ సూపరింటెండెంట్ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో జిల్లా సరిహద్దుల్లో 8 చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ డాక్టర్ సత్యశారద

తెలిపారు.  స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలియజేశారు.

**PTC, NIRMAL, ASF, BHADRADRI, WGL, HNK**

---------------------------

**జూబ్లీ హిల్స్**

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో తుది జాబితా ప్రకారం 3 లక్ష 98 వేల 982 మంది ఓటర్లున్నట్లుహైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి RV కర్ణన్ ప్రకటించారు. వీరిలో లక్షా 91 వేల మందికి పైగా మహిళలున్నారు. ఈ మేరకు నియోజక వర్గం తుది ఓటర్ల జాబితాను ఈ ఉదయం హైదరాబాద్ GHMC కార్యాలయంలో ఆయన విడుదల చేశారు.

**MSL**

----------------------------

**ఆర్ అండ్ బీ కోమటిరెడ్డి రివ్యూ**

రాష్ట్రంలో ఇటీవలి వర్షాలతో 1062 ప్రాంతాల్లో, 1370 కిలో మీటర్ల మేర రాష్ట్ర రహదారులు దెబ్బతిన్నాయని, 68 రోడ్లు కోతకు గురయ్యాయని రోడ్లు, భవనాల శాఖ అధికారులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి విన్నవించారు. నిన్న మంత్రి నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల పునరుద్ధరణకోసం అంచనాలు రూపొందించాలన్నారు. దీనికోసం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఆర్ అండ్ బి ఈఎన్సి మోహన్ నాయక్ ను మంత్రి ఆదేశించారు.

**డెస్క్**

------------------------

**Narayanapet vakiti**

రాష్ట్రంలో వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి  శ్రీహరి అన్నారు. నారాయణపేట జిల్లా వాసు నగర్ నిర్వాసితుల క్యాంపును.. నీట మునిగిన గ్రామాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

బాధితులకు తక్షణ అవసరాలు తీరేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. పశువులకు మేత అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.

**Byte మంత్రి వాకిటి శ్రీహరి**

**PTC, MAHABUBNAGAR**

--------------------------

అంబేడ్కర్ వర్సిటీ

అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం స్నాతకోత్సవంలో వివిధ కోర్సులు పూర్తి చేసిన 60వేల మందికి పైగా అభ్యర్థులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పట్టాలను ప్రదానం చేశారు. వారిలో ఏడుగురు ట్రాన్స్ జెండర్లు, పలువురు ఖైదీలు కూడా ఉన్నారు. వీరిలో 86 మంది బంగారు పతకాలు సాధించగా.. 55 మంది పీహెచ్ డీలు పూర్తి చేశారు.

**BYTE GOVERNOR**

**PN / MSL**

----------------------

**Seva Parv-16:**

**జ్ఞాన శక్తి:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా విద్యా రంగంలో సంస్కరణలతో యువతకు సాధికారత కల్పించి, దేశాన్ని జ్ఞాన శక్తిగా మార్చటానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలపై ప్రత్యేక కథనాన్ని ఈ రోజు అందిస్తున్నాం.

**(Voice Package)**

నాణ్యమైన విద్య, ఆధునిక నైపుణ్యాలు, ఉపాధి తో పాటూ, వ్యాపారవేత్తలుగా ఎదగే సాయం అందించి, యువతకు సాధికారత కల్పించటానికి ప్రభుత్వం గత 11 ఏళ్ళుగా అంకితభావంతో పనిచేస్తోంది. ఈ సమయంలోనే, పాఠశాలల నుంచి, విశ్వవిద్యాలయాల వరకు దేశంలో విద్యా వ్యవస్థ బలోపేతం అయింది. NIPUN భారత్ మిషన్, PM SHRI పథకం, జాతీయ పాఠ్య

ప్రణాళిక ఫ్రేమ్ వర్క్, జాతీయ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ లాంటి కార్యక్రమాలు ఇందుకు దోహదపడ్డాయి. అందరికీ నాణ్యమైన, future-ready విద్యను అందించే ప్రభుత్వ నిబద్ధతకు IIT, IIM, AIIMS లాంటి సంస్థల విస్తరణ, ఇంకా సంస్కరణలు అద్దం పడుతున్నాయి.

పాఠశాల విద్య, సాంకేతిక విద్య సహా ఉన్నత విద్యారంగాలను సంస్కరించటానికి ప్రభుత్వం 2020 జూలై లో జాతీయ విద్యా విధానాన్ని తెచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ లో ఢిల్లీలో జరిగినYUGM సదస్సులో మాట్లాడుతూ 21వ శతాబ్దపు అవసరాలకు వీలుగా దేశ విద్యా వ్యవస్థను ప్రభుత్వం ఆధునీకరిస్తున్నట్లు ప్రధానమంత్రి చెప్పారు.

**(S/B - PM BYTE)**

ఈ చర్యలతో, 2014 లో 51 వేలుగా ఉన్న ఉన్నత విద్యా సంస్థల సంఖ్య గత పదకొండేళ్లలో 70 వేలు దాటింది. AIIMS సంస్థల సంఖ్య 7 నుంచి ఇప్పుడు 23కి పెరిగింది. 387 నుంచి 2వేల పైగా విస్తరించిన వైద్య కళాశాలలలో ఇప్పుడు రెండు లక్షల సీట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటన్నిటితో, యువతను అభివృద్ధి చెందిన దేశపు చోదక శక్తిగా, జ్ఞాన శక్తిగా ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది.

**MSL**

---------------------------

**TELUGUTALLI FLY OVER**

హైదరాబాద్ సచివాలయం వద్ద తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ గా ప్రభుత్వం నామకరణం చేసింది. లోయర్ ట్యాంక్ బండ్ నుంచి సచివాలయాన్ని అనుసంధానించే ఈ ఫ్లై ఓవర్ బోర్డుపై తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ అని పేరు మార్చారు.

**డెస్క్**

---------------------

**సిరిసిల్ల కిసాస్ సమ్మాన్ నిధి**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా చీకోడ్ గ్రామానికి చెందిన లబ్ధిదారు కరెడ్ల మల్లారెడ్డి చెప్పారు. ఆకాశవాణి తో అయన మాట్లాడుతూ...

**బైట్- కరెడ్ల మల్లారెడ్డి**

**పీటీసీ సిరిసిల్ల**

-----------------------

**డీజీపీ**

పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జితేందర్ ఈ రోజు పదవీ విరమణ చేశారు. డీజీపీ పదవీ విరమణ కార్యక్రమాన్ని తెలంగాణ పోలీసు అకాడమీలో ఈ ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తన హయాంలో రాష్ట్ర పోలీసులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వంగా ఉందని పదవీ విరమణ చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ చెప్పారు. దేశవ్యాప్తంగా అనేక చోట్ల సోదాలు చేసి నిందితులను అరెస్ట్ చేశామన్నారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ప్రస్తుతం ఇంటలిజెన్స్ డీజీగా వ్యవహరిస్తోన్న డీజీపీ శివధర్ రెడ్డి రేపు కొత్త డీజీపీగా బాధ్యతలు స్వీకరిస్తారు. మరోవైపు.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా వీసీ సజ్జనార్ ఈ ఉదయం బాధ్యతలు స్వీకరించారు.

**ఎస్ డీపీ**

------------------------

గిన్నిి బతుకమ్మ

తెలంగాణ బతుకమ్మ సంబరాలు రెండు గిన్నిస్ రికార్డులను సాధించాయి. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో

గిన్నిస్ రికార్డు సృష్టించారు.  హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిన్న జరిగిన మహా బతుకమ్మ కార్యక్రమం ఈ ఘనతకు వేదికయ్యింది. రాష్ట్ర సాంస్కృతిక పండుగ అయిన ఈ వేడుకను పదివేల మంది మహిళలతో ప్రభుత్వం నిర్వహించింది.

**పీఎస్**

-------------------------

**Rajbhavan Bathukamma**

రాజ్ భవన్ లో నిన్న రాత్రి జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఆయన సతీమణి సుధా దేవ్ వర్మ పాల్గొన్నారు. గవర్నర్ సతీమణి సుధ దేవ్ వర్మ రాజ్ భవన్ పరివార్ సభ్యులు, పలువురు ఉన్నతాధికారుల కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ రీతిలో బతుకమ్మ ఆడి, కొలనులో నిమజ్జనం చేశారు.

**PN**

----------------------------

వాతావరణం

ఈరోజు హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి సహా రాష్ట్రంలోని 29 జిల్లాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రేపు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

**పీఎస్**

-------------------------

**గోదావరి హెచ్చరిక**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహిస్తోంది. ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 49.6 అడుగులకు పెరిగింది. సుమారు 12 లక్షల 30 వేల క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో

అధికారులు ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి.. అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

**పీటీసీ/భద్రాద్రి**

---------------------------

**VEMULAWADA**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు మహా గౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ స్థానాచార్యులు ఉమేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి లలితా సహస్రనామ, చత షష్టి సహిత పూజలను వైభవంగా నిర్వహించారు.

**PTC, SRCL**

--------------------